తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 20
పేజీలు : 8
వెల : 4
మల్కాజిగిరి
మంగళవారం, 01-08-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
విలేకర్లు కావలెను
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

## ఉస్మానియా కొత్త భవనం

**హైదరాబాద్, జూలై 31, (న్యూస్ పల్స్)**

ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌పై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయానికి వచ్చింది. ఓజీహెచ్ భవనాన్ని కూల్చివేసి కొత్త భవనాలు నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణ హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌లో, కొత్త ఆసుపత్రి భవనాన్ని నిర్మించడానికి పాత భవనాలు కూల్చివేయాలని నిర్ణయించినట్లు వెల్లడించింది. జులై 27న సమర్పించిన అఫిడవిట్‌లో ప్రస్తుతం ఉన్న భవనం ఆసుపత్రికి పనికిరాదని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. కొత్త భవనాలకు 35.76 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం అవసరం అవుతుందని, కొత్త OGH భవనం నిర్మాణం కోసం ఇతర నిర్మాణాలను కూల్చివేసే ప్రణాళికను వెల్లడించింది. మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఆరోగ్య శాఖ అధికారులు, జీహెచ్ఎంసీ, ఎంఏ అండ్ యూడీ, ఆర్ అండ్ బీ, ఓజీహెచ్ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. దీంతో గత ఎనిమిదేళ్లుగా ఓజీహెచ్ నిర్మాణంపై ఉన్న గందరగోళానికి ప్రభుత్వం ముగింపు పలికింది.ఉస్మానియా జనరల్ ఆసుపత్రి భవనం సురక్షితం కాదని, ఎటువంటి పరిస్థితుల్లో భవనం కూల్చివేతకు నిర్ణయం తీసుకున్నారో కారణాలను తెలిపింది. పాత భవనం ఎలాంటి రోగుల సంరక్షణకు పనికిరానిది, 35.76 లక్షల చదరపు అడుగుల ప్రత్యామ్నాయ ఆసుపత్రి అభివృద్ధికి ఉప భవనాలతో ఓజీహెచ్ భవనాన్ని తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలంగాణ వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ దాఖలు చేసిన అఫిడవిట్ పేర్కొంది. శిథిలావస్థలో ఉన్న భవనాలు తొలగించిడంతో ప్రస్తుతం ఓజీహెచ్‌లో పడకల సంఖ్య 1,100లకు పడిపోయింది. ప్రస్తుతం ఆస్పత్రికి వస్తున్న రోగుల సంఖ్య, పరిస్థితుల ప్రకారం ఆస్పత్రికి 1,812 పడకలు అవసరమని OGH సూపరింటెండెంట్ డాక్టర్ B. నాగేందర్ తెలిపారు 1919లో హైదరాబాద్ చివరి నిజాం ఉస్మాన్ అలీఖాన్ ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని నిర్మించారు.

తెలంగాణ ఏర్పడ్డాక 2015 జూలై 23న సీఎం కేసీఆర్ ఆస్పత్రిని సందర్శించి రోగుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. భవనాన్ని కూల్చివేసి రూ.200 కోట్లతో ఆధునిక ఆసుపత్రిని నిర్మించనున్నట్లు ప్రకటించారు. సీఎం ప్రకటనలో వివాదం మొదలైంది. సీఎం నిర్ణయానికి అనుకూలంగా, వ్యతిరేకంగా అనేక పిటిషన్లు, PIL లు దాఖలయ్యాయి. కొద్ది రోజులకు డెక్కన్ ఆర్కియాలజికల్ అండ్ కల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైకోర్టును ఆశ్రయించింది. 2010 నవంబర్ 3న జారీ చేసిన GO 313లో పేర్కొన్న విధంగా ప్రస్తుత నిర్మాణాలకు మరమ్మతులు చేయాలని, కొత్త భవనాలను నిర్మించాలని కోరింది.

అంతకు ముందు ఉస్మానియా భవనాలపై అధ్యయనం కోసం ప్రభుత్వం జేఎన్‌టీయూ నిపుణులతో కమిటీ వేసింది. బాగు చేసినా ఐదేళ్ల కంటే ఎక్కువ కాలం ఉండబోదని నిపుణుల బృందం చెప్పడంతో కూల్చివేతకు తెలంగాణ ప్రభుత్వం మొగ్గు చూపింది. అయితే జేఎన్టీయూ నివేదికను ఇంటాక్ (భారతదేశం చారిత్రక కట్టడాలను పరిరక్షించడానికి కృషి చేసే ట్రస్ట్) తప్పు పట్టింది. ఇంటాక్ తమ ఇంజినీర్లను దిల్లీ నుంచి పిలిపించి మూడు రోజులు అధ్యయనం చేసింది. భవనం బలంగా, భద్రంగా ఉందని చాలా కాలం ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పైపైన దెబ్బతిన్నట్లు పేర్కొంది. ప్లాస్టరింగ్ పనులు చేసి అన్ని ఆధునిక సౌకర్యాలూ కల్పించవచ్చన్నారు. పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో కొత్త భవనాలు కూడా కట్టవచ్చాన్ని ఇంటాక్ ఇంజినీర్లు సూచించారు.

## టెట్.. సెట్ లకు అంతా రెడీ

**హైదరాబాద్, జూలై 31, (న్యూస్ పల్స్)**

తెలంగాణలో మరోసారి టెట్ నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ మరో వారం రోజుల్లో వచ్చే అవకాశం ఉంది. సెప్టెంబర్ లో పరీక్ష నిర్వహిస్తారని తెలుస్తోంది. తెలంగాణలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ నడుస్తోంది. అయితే డీఎస్సీ పై ఇప్పటి వరకు మాత్రం ఎలాంటి అప్డేట్ లేదు. గతేడాది టెట్ పరీక్ష నిర్వహించిన విద్యాశాఖ... వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తుందని అంతా భావించారు. కానీ ఇప్పటి వరకు ప్రకటన జారీ కాలేదు. ఇప్పటికే టెట్ పరీక్ష నిర్వహించి... ఏడాది పూర్తి అయింది. దీంతో మరోసారి టెట్ నిర్వహించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పరీక్ష నిర్వహణపై కసరత్తు ప్రారంభించిన విద్యాశాఖ... అభ్యర్థులకు కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ పరీక్షను సెప్టెంబర్ మూడోవారంలో నిర్వహించాలని రాష్ట్ర విద్యాశిక్షణా పరిశోధన సంస్థ (ఎస్సీఈఆర్టీ) నిర్ణయించింది. మరో వారం రోజుల్లో నోటిఫికేషన్ ఇచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రావటంతో టెట్ నిర్వహణపై విద్యాశాఖ వేగం పెంచింది. సెప్టెంబర్ 15 లోపు లేదా ఆ తర్వాత రోజుల్లో పరీక్షను నిర్వహించాలని భావిస్తోంది. ఇప్పటికే పరీక్ష నిర్వహణపై ఓ అంచనాతో ఉన్న అధికారులు... ఆ దిశగా కసరత్తు చేస్తున్నారు. నోటిఫికేషన్ జారీ, దరఖాస్తుల స్వీకరణ, ఇతర ప్రక్రియలు కలిపి పరీక్ష రోజు నాటికి ఎంత సమయం పడుతుందనే దానిపై కూడా సర్కార్ కు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఫలితాల వెల్లడికి 20 రోజులకు పైబడి టైం పట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నట్లు సమాచారం. గతేడాది మార్చి 24న నోటిఫికేషన్ జారీ చేయగా.. పరీక్షను జూన్ 27న నిర్వహించిన సంగతి తెలిసిందే. తాజా టెట్ నిర్వహణతో అభ్యర్థుల నుంచి భారీగా దరఖాస్తులు వచ్చే అకాశం ఉందిఇక రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2016 మే 22, 2017 జులై 23, 2022 జూన్ 12న టెట్ పరీక్షలు నిర్వహించారు. ఇప్పటికే ఏడాది గడుస్తున్నందున మళ్లీ టెట్ జరపాల్సి ఉంది. ఏడాది కాలంలో డీఈడీ, బీఈడీ ఉత్తీర్ణులైన వారు 20వేలకు పైగా ఉన్నారు. గత కొంతకాలంగా మరో టెట్ నిర్వహించిన తర్వాతే డీఎస్సీ పరీక్షను జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు అశావాహులు. ఈసారి నిర్వహించబోయే పరీక్షకు కూడా దాదాపు 3 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది.నిబంధనల ప్రకారం డీఎడ్, బీఎడ్ పాసైన వారు టెట్‌లో ఉత్తీర్ణులైతేనే ఉపాధ్యాయుల నియామకానికి నిర్వహించే టీఆర్‌టీ పరీక్ష రాయడానికి అర్హులవుతారు. టెట్‌లో వచ్చిన మార్కులకు టీఆర్‌టీ ర్యాంకింగ్‌లో 20 శాతం వెయిటేజీ ఉన్నందున టెట్‌లో అత్యధిక మార్కులు దక్కించుకోవడానికి అభ్యర్థులు పోటీపడుతుంటారు. టెట్ లో అర్హత లేకపోతే ఈ పరీక్షలకు హాజరుకాలేరు.పైగా టెట్ ఉత్తీర్ణత లేకపోతే ప్రైవేటు పాఠశాలల్లో కూడా బోధన చేయడానికి వీలుండదు.

**ఉస్మానియా నోటిఫికేషన్**

తెలంగాణ సెట్ 2023 నోటిఫికేషన్ ను ఉస్మానియా వర్సిటీ విడుదల చేసింది. అక్టోబర్ లో పరీక్ష నిర్వహించనున్నారు. తెలంగాణ సెట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఈ ఏడాది టీఎస్ సెట్ ను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ల ఉద్యోగాలకు అర్హత సాధించేందుకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నారు. అభ్యర్థులు ఆగస్టు 5వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చు. సెట్ ను రెండు పేపర్లలో నిర్వహిస్తారు. పేపర్ 1లో 50 ప్రశ్నలకు 100 మార్కులు, పేపర్ 2లో 100 ప్రశ్నలకు 200 మార్కులతో నిర్వహిస్తారు. కంప్యూటర్ బేస్డ్ పద్ధతిలో మూడు గంటల పాటు పరీక్ష నిర్వహించనున్నారు. టీఎస్ సెట్ నోటిఫికేషన్‌తో పాటు ఇతర సమాచారం కోసం www.telanganaset.org, www.osmania.ac.in అనే వెబ్‌సైట్లను విజిట్ చేయవచ్చు. ఈ ఏడాది అక్టోబర్ లో టీఎస్ సెట్ నిర్వహించనున్నారు. ఈ ఏడాది మార్చి 14, 15, 17వ తేదీల్లోనూ టీఎస్ సెట్ పరీక్షను నిర్వహించింది ఉస్మానియా యూనివర్సిటీ. ఈ సెట్ పరీక్షలకు మొత్తం 50,256 మంది అప్లై చేసుకోగా, 40,128 మంది హాజరయ్యారు.




## చాణుక్య ప్రదర్శనతో.. పార్టీలకు గులాబీ ఉక్కపోత



## కమలం గూటికి జయసుధ

**హైదరాబాద్ :**

ప్రముఖ సినీ నటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ బీజేపీలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో జయసుధ సమావేశం అయ్యారు. పార్టీలో చేరికపై వీరి మధ్య చర్చలు జరిగినట్లుగా తెలుస్తోంది. గతంలో సికింద్రాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ సారి బీజేపీ తరపున ముషీరాబాద్ నుంచి పోటీ చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. 2009లో కాంగ్రెస్ నుంచి సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా జయసుధ విజయం సాధించారు. తర్వాత ఓడిపోయారు. ఇక సైలెంట్ అయిపోయారు. వ్యక్తిగత సమస్యలతో కొన్నాళ్లుగా సినిమాలకూ దూరంగా ఉంటున్నారు. ఇటీవల మళ్లీ యాక్టివ్ అయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో వైసీపీలోనూ చేరారు. గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు. ఇప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి , కిషన్ చర్చలు జరపడంతో బీజేపీలోకి వస్తున్నట్లుగా తెలుస్తోంది.జయసుధ చాలా రాజకీయ పార్టీలు మారారు. దివంగత రాజకీయ నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయసుధను తమ పార్టీలోకి చేర్చుకున్నారు. అలా 2009 లో కాంగ్రెస్ పార్టీలో చేరి తొలుత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెసు టికెట్‌పై ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. విషయం తెలిసిందే. ఆ తరవాత కొన్నాళ్ళకి టిడిపిలోకి చేరారు. గత ఎన్నికలకు ముందు వైఎస్ఆర్సీపీ కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. అనారోగ్య సమస్యలతో వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న చిన్నారులకు వైద్య సేవలు అందించడానికి ఒక ట్రస్ట్ ను కూడా ప్రారంభించి సేవలు అందిస్తున్నారు. జయసుధ సినిమా నటిగానే కాకుండా..సికింద్రాబాద్ చుట్టుపక్కల అత్యధికంగా ఉండే ఓ మతం అభిమానాన్ని పొందారన్న అభిప్రాయం ఉంది. అందుకే సికింద్రాబాద్, ముషీరాబాద్ ప్రాంతాల్లో ఆమెకు మంచి ఆదరణ ఉందని భావిస్తున్నారు. గతంలో ముషీరాబాద్ నుంచి బీజేపీ తరపున సీనియర్ నేత కె.లక్ష్మణ్ పోటీ చేసేవారు.ఆయన ఇప్పుడు యూపీ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. బీజేపీ బీసీ మోర్చాకు జాతీయ అధ్యక్షులుగా ఉన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడం సాధ్యం కాదు. ఆయనకు బలమైన అభ్యర్థి జయసుధ అయితేనే బాగుటుందని.. బీజేపీ వర్గాలు అంచనాకు వచ్చి ఆమెతో సంప్రదింపులు జరిపినట్లగా తెలుస్తోంది. జయసుధ వైసీపీలో చేరినప్పటికీ ఆమె సేవలను ఉపయోగించుకోలేదు. కనీసం పార్టీ నుంచి తనను ఎవరూ సంప్రదించలేదని.. ఆ పార్టీలో లేనట్లేనని గతంలో వ్యాఖ్యానించారు. సినీ పరిశ్రమ నుంచి వైసీపీలో చేరిన చాలా మందికి పదవులు వచ్చాయి. ధర్టీ ఇయర్ ఫృథ్వీకి పదవి ఇచ్చారు కానీ మధ్యలో బయటకు పంపేయడంతో ఆయన సైడ్ అయ్యారు. తర్వాత పోసాని కృష్ణమురళి, అలీ, జోగి నాయుడుకు కూడా పదవులు వచ్చాయి. సీనియర్ నటుడు మోహన్ బాబు, జయసుధలను మాత్రం సీఎం జగన్ పట్టించుకోలేదు.దీంతో వీరిద్దరూ వైసీపీకి దూరమయ్యారు.

## హరీష్, కేటీఆర్ లకు మెజార్టీ తగ్గుతుందా.?

**హైదరాబాద్ :**

బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు సీక్రెట్‌గా చేయించుకుంటున్న అనేక అంతర్గత సర్వే నివేదికలు మీడియాకు 'లీక్' అవుతున్నాయి. ఈ సారి సుమారు 50 నియోజకవర్గాలలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు తీవ్రమైన అధికార వ్యతిరేకతను ఎదుర్కొనబోతున్నారని సర్వేలు చెబుతున్నాయి. వీరిలో 20 నుంచి 25 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచే అవకాశం లేదు. ఈ సర్వే రిపోర్టులు వరుసగా బీఆర్ఎస్‌లో 'బిగ్ షాట్స్' కేసీఆర్ కుమారుడు, మేనల్లుడు మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు గురించి ఏమి చెబుతున్నాయనేది రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. తమ రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఓటమిని చవిచూడని రికార్డు హరీష్, కేటీఆర్‌లదే. 2004 నుంచి సార్వత్రిక ఎన్నికలు, ఉపఎన్నికలు కలిపి హరీశ్ రావు సిద్దిపేట నుంచి వరుసగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. కాగా, 2008 నుంచి సార్వత్రిక ఎన్నికలు, ఉప ఎన్నికలతో సహా సిరిసిల్ల నుంచి వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు కేటీఆర్. నిజానికి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించిన ఘనత హరీష్, కేటీఆర్‌లదే. హరీష్ అత్యధికంగా 1,18,699 ఓట్ల మెజారిటీ సాధించి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవగా, కేటీఆర్ 88,886 ఓట్ల భారీ మెజారిటీతో 3వ స్థానంలో నిలిచారు. 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో సిరిసిల్ల నుంచి పోటీ చేసిన తొలి ఎన్నికల్లో కేటీఆర్ కేవలం 171 ఓట్ల తేడాతో గెలుపొందడం గమనార్హం. తెలంగాణలో ఆసక్తికర చర్చ 2018లో తన గజ్వేల్ నియోజకవర్గంలో 58,290 మెజారిటీతో గెలుపొందిన సీఎం కూడా ఇంత భారీ మెజారిటీ సాధించలేకపోయారు. లోక్‌సభ అభ్యర్థులు 10,000 ఓట్ల ఆధిక్యంతో గెలవడానికి కష్టపడుతున్న రాజకీయాల కాలంలో హరీష్, కేటీఆర్ వారి సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాల్లో అఖండ మెజారిటీతో గెలిచారు. ఈసారి ఎన్నికల్లో ఓడిపోయే ప్రమాదం లేకపోయినా హరీష్, కేటీఆర్‌ల మెజారిటీ గణనీయంగా తగ్గుతుందని అంతర్గత సర్వే నివేదికలు చెబుతున్నాయని పార్టీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంపై హరీశ్, కేటీఆర్‌పై వ్యతిరేక ప్రభావం కూడా ఉందని అంటున్నారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి

## మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత మంత్రి మల్లారెడ్డి

### - కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ

**మేడ్చల్ :**

మేడ్చల్ పట్టణ కురుమ సంఘం నాయకులు,సభ్యులు మేడ్చల్ పట్టణ భీరప్ప గుడి పునర్నిర్మాణం కోసం మంత్రి మల్లారెడ్డి ని కలవడం జరిగింది. మేడ్చల్ జిల్లా పరిధిలోని మేడ్చల్ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ వీరభద్ర కురుమ సంఘం ఆధ్వర్యం లో మేడ్చల్ పట్టణంలోని భీరప్ప కామరాతి దేవాలయం పునర్నిర్మాణం కొరకు గౌరవ తెలంగాణ రాష్ట్ర కార్మిక,ఉపాధి శాఖ మంత్రి వర్యులు శ్రీ చామకూర మల్లారెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొక్కే అందజేసిన మేడ్చల్ జిల్లా కురుమ యువ నాయకులు,మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,మేడ్చల్ పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు ఒగ్గు శంకర్ కురుమ.సాను కూలంగా స్పందించిన మంత్రి మల్లారెడ్డి గారు తన సొంత నిధుల నుండి ఐదు లక్షల రూపాయలు ఇస్తానని చెప్పి ఇంకా ఏమైనా రోడ్లు లేకుండా ఇబ్బంది లేకుండా చూసుకుంటానని తెలియజేయడంతో కురుమ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డి గారు తన సొంత నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సి సి రోడ్లు,బి టి రోడ్లు,గుడులు,కమ్యూనిటీ హాల్లు,కుల సంఘాల భవనాలు ఇలా ఏ పని ఉన్నా నాకు చెప్పండి నేను నా సొంత నిధులతో చేపిస్తా అని చెప్పే ఏకైక ప్రజా నాయకుడు మంత్రి మల్లారెడ్డి.ఇప్పటి వరకు మేడ్చల్ నియోజక వర్గం వర్గం నుండి చాలా మంది ఎం ఎల్ ఏ లు,ఎం పీలు,మంత్రులు అయినారు కానీ ఏ ఒక్కరూ కూడా ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆలోచనే రాలేదు వారికి మంత్రి మల్లారెడ్డి మాత్రం మేడ్చల్ నియోజకవర్గం లో ప్రతి గల్లీలో,వాడ లో,ఊర్లల్లో సి సి రోడ్లు తన సొంత నిధులతో వేయించడం ఇలాంటి నాయకుడు మాకు ఉండడం అదృష్టమని మేడ్చల్ నియోజకవర్గం ప్రజలు అంటూ ఎల్లప్పుడూ మంత్రి మల్లారెడ్డి గారి వెంబడే ఉంటామని తెలియజేస్తున్నారు*.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాసురాది భాస్కర్ యాదవ్,మేడ్చల్ మున్సిపాలి టీ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్,మేడ్చల్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చీర్ల దయానంద్ యాదవ్,మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్ కౌడే మహేష్ కురుమ,బత్తుల మధుకర్ యాదవ్,మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కౌడే నాగేందర్ కురుమ,మేడ్చల్ పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు ఒగ్గు శంకర్ కురుమ,మైల శంకరయ్య కురుమ,కౌడే భిక్షపతి కురుమ,గౌర్ల యాదయ్య కురుమ,కౌడే సత్తయ్య కురుమ,గుండ గనేష్ కురుమ,కౌడే నరేందర్ కురుమ,శ్రీరంగవరం నర్సింహ్మా కురుమ,ఒగ్గు భాస్కర్ కురుమ,బాలప్ప,కౌడే శ్రీశైలం,రమేష్,విజయ్,గౌర్ల నర్సింగ్ రావు కురుమ,మైల జీతయ్య కురుమ,ఒగ్గు వెంకటేష్ కురుమ,మేడ్చల్ పట్టణ కురుమ యువత కౌడే రాజు,ఒగ్గు శ్రీకాంత్,గౌర్ల విఘ్నేష్,మైల శ్రీనివాస్,ఒగ్గు బాబు,యువరాజు మేడ్చల్ పట్టణ కురుమ సంఘం కార్యవర్గ సభ్యులు,మేడ్చల్ పట్టణ కురుమ యువత సంఘం కురుమ సంఘం నాయకులు,కురుమ కుల బాంధవులు మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో యువత విసిగివేజారింది

### టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

**జయభేరి, మేడిపల్లి :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో యువత ఉద్యోగాలు, నూతన పరిశ్రమల ఏర్పాటు, స్వయం ఉపాధి అవకాశాలు లేక విసిగి వేజారారని, ప్రజల పక్షాన పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీ వైపు యువత చూస్తుందని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన దాదాపు 200 మంది యువకులు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలోయువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పుగల ప్రశాంత్, పోచారం మున్సిపాలిటీ s.c సెల్ అధ్యక్షులు రాజు జవహర్ నగర్ సీనియర్ నాయకులు సదానంద్, కన్నయ్య రాజు, కాయిత రాజు యాదవ్, రజిత, సుగుణ, ధనమ్మ, జవహర్ నగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త కొండ వేణు, ఉపాధ్యక్షులు మాట్ల శ్రీను, మంద ఆనంద్, ప్రధాన కార్యదర్శి శ్రవణ్, కార్యదర్శి రాజు యాదవ్, జవహర్ నగర్ బీసీ సెల్ అధ్యక్షులు సుమన్, s.c సెల్ అధ్యక్షులు దోయ శ్రీను, మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ రేసు లక్ష్మి, చింతల సరిత, జవహర్ నగర్ మహిళా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జోగి సునీత, ప్రమీల యూత్ నాయకులు అజయ్, సోమేశ్, రాజశేఖర్, సాయి, మధు, రవి, అనిల్, ఇస్సాక్, కార్తీక్, అజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చాణుక్య ప్రదర్శనతో... పార్టీలకు గులాబీ ఉక్కపోత

**హైదరాబాద్ :**

'ప్రత్యర్థులను బలహీనపరచడం మన విజయానికి కీలక మెట్టు అవుతుంద'ని రాజనీతి శాస్త్రం చెబుతోంది. ఈ శాస్త్రాన్ని కాచివడబోసిన కేసీఆర్ 2014 నుంచి ఇలాంటి వ్యూహాన్ని పకడ్బందీగా అమలుచేస్తున్నారు. దాంతో తన దరిదాపుల్లో ఎవరూ లేకుండా చేసుకోగలిగారు. అలాగే తనకు సమఉజ్జీగా మరొకరు తయారవకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకున్నారు. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా మరికొందరు కాంగ్రెస్ ముఖ్యులకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల విసిరారు. ఇప్పటివరకు కేసీఆర్ గాలానికి చిక్కని రాజకీయ నాయకులంటూ లేరు. అంత అద్భుతమైన ఎత్తుగడలతో ఆ 'గాలం' ఉంటుంది. ఉత్తమ్ కుమార్ రెడ్డి శిష్యుడు, భువనగిరి డీసీసీ అధ్యక్షుడు, అర్థ బలం పుష్కలంగా ఉన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముందుగా కేసీఆర్ గాలానికి చిక్కారు. మరికొందరు కూడా అదే దారిలో ఉన్నారు. పొత్తుల ప్రతిష్టంభనకు కారణం ఏమిటి? తెలంగాణలో కేసీఆర్ వ్యూహాలకు ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అవుతోంది. నిజానికి ఏ రాజకీయ పార్టీ అయినా బలపడాలన్నా, బలహీనపడాలన్నా ఆ పార్టీ విధానాలు, ప్రజల మద్దతు, ఇతరత్రా కారణాలను బట్టి ఉంటుంది. కానీ తెలంగాణలో అలా లేదు.ఏ పార్టీ సైజు ఎంత ఉండాలి? ఏ పార్టీ ఎంత ఎత్తు వరకు మాత్రమే ఉండాలి? ఆ పార్టీలు ఎప్పుడు ఎలాంటి వైఖరి తీసుకోవాలి? ప్రతిపక్షాల పోరాటాలు ఏ రూపాల్లో ఉండాలి? ఆ పోరాటాలను అవి ఎంత దూరం తీసుకువెళ్లి ముగింపు పలకాలి? వంటి అంశాలన్నింటినీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయిస్తారు. ఏ పార్టీ ఏ సమయంలో ఎలా పుంజుకోవాలో, ఏ సమయంలో అది చితికిపోవాలో ఆయనే నిర్ణయిస్తారు. ఇది అతిశయోక్తి కాదు. గడిచిన తొమ్మిదేళ్లుగా తెలంగాణ రాజకీయాలను, రాజకీయ పార్టీల బలాబలాలను దగ్గరగా చూస్తున్న వారికి తప్ప మిగతావాళ్లకు అర్థం కాదు అలాంటి చాణక్య ప్రదర్శనలో కేసీఆర్ దిట్ట 2014 తర్వాత టిడిపిని తుడిచిపెట్టే ఆపరేషన్ పూర్తయ్యింది. అప్పుడే కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచే వ్యూహాలకు కేసీఆర్ పదునుపెట్టారు. కొంత మందిని నాటి టిఆర్ఎస్ లోకి లాగేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ తరపున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలకు గాలం వేసిన టిఆర్ఎస్ విజయవంతమైంది. ఈటల రాజేందర్ బహిష్కరణ, బీజేపీ నుంచి హుజురాబాద్ లో మళ్ళీ గెలవడం, గ్రేటర్ హైదరాబాద్ లో బీజేపీ అనూహ్య పెర్ఫార్మెన్స్ కేసీఆర్ కు ముందే తెలుసు. ఈటల రాజేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరకుండా కేసీఆర్ రహస్యంగా 'ఆపరేషన్' చేసినట్టు అప్పట్లో ఊహాగానాలు వెలువడ్డాయి. అందులో నిజమెంతో తెలియదు కానీ.. కేసీఆర్

అలాంటి చాణక్యాన్ని ప్రదర్శించడంలో దిట్ట. ఎవరు ఏ పార్టీలో చేరాలో, చేరితే ఏమి చేయాలో, మళ్ళీ వారు పార్టీ మారాలంటే ఏ పార్టీలో చేరాలి?వంటి వ్యవహారాలను కేసీఆర్ పర్యవేక్షిస్తారన్న ప్రచారం కూడా ఉంది. మునుగోడు ఉపఎన్నికకు ముందు వరకు తెలంగాణ 'రణస్థలి'లో బిఆర్ఎస్ కు బీజేపీ ప్రధాన ప్రత్యర్థి కాగలదని ఒక 'వాతావరణం'ఏర్పడింది. అందుకు కేసీఆరే కారణం. ఆ వాతావరణం ఏర్పాటుకు గాను కేసీఆర్ రచించిన వ్యూహాలు ఫలించినవి. అయితే ఆయన అంచనాలను దాటి బీజేపీ ముందుకు దూసుకుపోతున్నట్టు పసిగట్టిన వెంటనే దానిని కట్టడి చేయడంలో భాగంగానే 'నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలు కేసు' వెలుగులోకి తీసుకు వచ్చి బీజేపీని నైతికంగా దెబ్బ తీయగలిగారు. బీజేపీ సైజు పెరుగుతుండడం వల్ల దాన్నీ కత్తిరించేందుకు కేసీఆర్ ప్రయత్నించారు. అక్కడి నుంచి క్రమంగా బీజేపీ ప్రయాణం ఎత్తు, పల్లాలతో సాగుతున్నది.ఆ పార్టీ నాయకుల మధ్య ఆధిపత్య పోరు, గ్రూపు రాజకీయాలు ఊపందుకున్నవి. ఇది కేసీఆర్ పుణ్యమేనని బీజేపీ అనుమానం. బిజెపిలో అంతర్గత కలహాలు,అయోమయ వాతావరణానికి కేసీఆర్ ప్రయత్నిస్తున్నారంటూ మాజీ ఎంపీ, బీజేపీ నాయకుడు జితేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. మరో పార్టీ నాయకుడు ప్రయత్నిస్తే బీజేపీలో కలకలం ఎట్లా చెలరేగుతుంది? బండి సంజయ్ మార్పు, కిషన్ రెడ్డి అధ్యక్ష పదవి చేబట్టడం వెనుక బీజేపీ నిర్ణయమేనా? ఆ నిర్ణయాన్ని ప్రభావితం చేసిన వారు ఎవరు? బీజేపీ 'లోపలి విషయాలు' తెలిసిన వారికి మాత్రమే అర్థమవుతాయి. దీన్ని బట్టి బిజెపి ఎంత డొల్లగా ఉన్నదో తేటతెల్లమవుతున్నది. ఇక కర్ణాటక ఫలితాల తర్వాత సీన్ మారింది.కాంగ్రెస్ లో ఉత్సాహం, ఉత్తేజం కనిపిస్తున్నవి. కర్ణాటక ఎన్నికలలో అనుసరించిన 'మోడల్'ను తెలంగాణలో అమలు చేయడానికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తరచూ బెంగళూరు వెళ్లి అక్కడి ఉప ముఖ్యమంత్రి డీకే.శివకుమార్ దగ్గర 'షార్ట్ టర్మ్ కోచింగ్' తీసుకొని వస్తున్నారు. ఇదంతా గమనిస్తున్న కేసీఆర్ కాంగ్రెస్ పార్టీని 'చిన్నాభిన్నం'చేసే పనిలో ఉన్నారు. ఆయన ప్రసంగాలు కాంగ్రెస్ ను కేంద్రబిందువుగా చేసుకునే సాగుతున్నవి. విభజనకు ముందే అధ్యయనం తెలంగాణ పునర్నిర్మాణం లేదా తెలంగాణ పునరేకీకరణ అని పేర్లు పెట్టినా అంతిమంగా 'ప్రతిపక్ష ముక్త్ తెలంగాణ' కావాలన్నది కేసీఆర్ అభిలాష. 'ఒక రాష్ట్రం ఒకే పార్టీ' అనే సిద్ధాంతమూ అమలు చేయాలని అనుకుంటూ ఉండవచ్చు. తెలంగాణ అవతరించకముందే ఇక్కడి ప్రజల ప్రాథమిక అవసరాలు ఏమిటో, రాజకీయ పార్టీలు.. అందులోని నాయకుల అవసరాలు, 'బలహీనతలు 'పూర్తిగా అధ్యయనం చేసిన, అవపోసన పట్టిన రాజనీతి 'ప్రొఫెసర్' కేసీఆర్. అసలు రాజనీతి ప్రొఫెసర్ గా ఉద్యోగం చేసిన కోదండ రామ్ తెలంగాణ జనసమితి పార్టీని స్థాపించినా ఆ పార్టీ పుంజుకోలేకపోయింది. తనకు విధేయులైన వాళ్లకు ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వాలో, తనకు గిట్టని వాళ్ళను ఎలా అణచివేయాలో బిఆర్ఎస్ నిర్మాతకు తెలిసినంతగా దేశంలో మరే రాజకీయ నాయకునికి తెలియకపోవచ్చు. సాధారణంగా కాంగ్రెస్ బలహీన పడిన చోట బీజేపీ లేదా ప్రాంతీయ పార్టీలు బలపడుతుంటాయి. కాంగ్రెస్ నిర్వీర్యమైన ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ బలపడలేకపోయింది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్ఆర్‌సీపీ పూర్తిగా బలం పుంజుకుంది. జాతీయపార్టీలు కాంగ్రెస్, బీజేపీలను జగన్ తుడిచిపెట్టేశారు. తెలుగుదేశం ప్రాంతీయపార్టీ కనుక బతికి బట్టకడుతోంది. ఏపీలో టీడీపీ, వైసీపీ మధ్యనే పోటీ కేంద్రీకృతమైంది. టిడిపితో మరో ప్రాంతీయపార్టీ జనసేన జట్టు కట్టబోతోంది. ఏపీ ముఖ్యమంత్రి జగన్ కూడా 'కేసీఆర్ స్కూల్ ఆఫ్ థాట్' కు చెందిన నాయకుడే'! కేసీఆర్, జగన్ ఇద్దరి సిలబస్ ఒక్కటే! కాకపోతే జగన్ విద్యార్థి దశలో ఉంటే కేసీఆర్ ప్రిన్సిపాల్ దశ దాటేశారు. తెలంగాణ, తమిళనాడు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీలను ప్రాంతీయ పార్టీలు అడ్డుకుంటున్నాయి. ఒడిశా, ఏపీ ముఖ్యమంత్రులు నవీన్ పట్నాయక్, జగన్ బీజేపీకి స్నేహపూర్వకంగా లేదా తటస్థంగా మెలుగుతున్నారు. మమతా బెనర్జీ, కేసీఆర్, స్టాలిన్, నితీష్ కుమార్ తదితరులు బీజేపీకి ప్రత్యర్థులుగా అవతరించారు. కేసీఆర్ బిఆర్ఎస్ పేరిట జాతీయ పార్టీని ఏర్పాటు చేసినా ఆయన రాజకీయ లక్ష్యం తెలంగాణయే. తెలంగాణలో మూడోసారి గెలించేందుకు మాత్రమే ఆయన జాతీయ నినాదం వాడుకుంటున్నారని చాలా తక్కువమందికి అర్థమైంది. ప్రాంతీయ నాయకుడిగా ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ 'తెలంగాణ ప్రాంతీయ ఐడెంటిటీ' ని ఎన్నటికీ వదులుకోరు. అందుకే తమ పార్టీ పేరు మార్పు జరిగిందే తప్ప 'డిఎన్ఏ మారలేద'ని మంత్రి కేటీఆర్ ఇటీవలి కాలంలో తరచూ చెబుతున్నారు. బిఆర్ఎస్ పేరు వల్ల రాజకీయంగా నష్టం కలగకూడదని కేసీఆర్, కేటీఆర్ ప్రణాళిక. జాతీయ స్థాయిలో తన ప్రత్యర్థి బీజేపీ కనుక ఆయన ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. విజయవంతమైన ప్రతి వ్యక్తికీ శత్రువుల గుంపు ఒకటి ఉండి తీరవలసిందేనని చరిత్ర చెబుతున్నది. శత్రువులు లేని వ్యక్తికి ఆత్మవిశ్వాసం, ధైర్యం.. రెండూ ఉండవు. కాలంతో పాటు కొట్టుకొనిపోయే సామాన్య మనుషుల మందలో అతనొకడుగా మిగిలిపోతాడు. ఒకప్పుడు కమ్యూనిస్టు పార్టీలను 'తోకపార్టీలు' అన్న కేసీఆరే వాళ్ళతో చేతులు కలపగలిగారంటే అది 'కామ్రేడ్ల' గొప్పతనం కాదు. కేసీఆర్ ఎత్తుగడ. మునుగోడు ఉపఎన్నికలో గెలవడమే ఆనాడు కేసీఆర్ టార్గెట్. కనుక ఉభయ కమ్యూనిస్టులతో మంతనాలు జరిపారు. 'ఇచ్చిపుచ్చుకున్నారు'. కేసీఆర్ తో కమ్యూనిస్టుల పొత్తు గురించిన 'భవిష్యత్తు చిత్రపటం' అందరికీ లీలగా కనిపించింది. కానీ మునుగోడు ఫలితం అనంతరం సిపిఐ,సిపిఎంలు డైలమాలో పడ్డాయి. వారిని కేసీఆర్ డోలాయమానంలో పడేశారు. కర్ణాటక ఫలితాలతో కామ్రేడ్లు కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్య ఊగిసలాడుతున్నవి. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాకుండా అడ్డుకోవడం రెండు పార్టీలకూ లక్ష్యం. కామ్రేడ్లు ఎవరితో పొత్తు పెట్టుకోదలచినా ఈ 'సానుకూలత' ఉన్నది. కానీ కామ్రేడ్ల లెక్కలు వేరు. అసెంబ్లీలో,శాసనమండలిలో కాలు మోపాలని ఆశిస్తున్నారు. అదే ఎజండాతో పనిచేస్తున్న 'కామ్రేడ్లు'.. ఎవరిద్వారా తమ ఆకాంక్ష నెరవేరుతుందో అటువైపే కమ్యూనిస్టులు మొగ్గు చూపే అవకాశం ఉంది.

## వలస బాట పడుతున్న మణిపూర్ వాసులు

**ఇంపాల్ :**

మణిపూర్‌లో హింసను తట్టుకోలేక చాలా మంది రాష్ట్రం వదిలి వెళ్లిపోతున్నారు. పక్క రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. మిజోరంకి వేలాది మంది వలస వెళ్తున్నట్టు సమాచారం. ఈ క్రమంలోనే 5 వేల మంది కుకీలు భయంతో మణిపూర్‌ని వదిలి నాగాలాండ్‌కి వెళ్లారు. అక్కడే ఆశ్రయం పొందుతున్నారు. అయితే...అక్కడ ప్రత్యేకంగా వీళ్ల కోసం అంటూ రిలీఫ్ క్యాంప్‌లు ఏమీ లేవు. ఫలితంగా...ఎక్కడో ఓ మారుమూల గ్రామంలో తలదాచుకుంటున్నారు. ఇలా వలస వెళ్లిన వారిలో చంటిబిడ్డల తల్లులూ ఉన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న దారుణాలను తలుచుకుని వెక్కివెక్కి ఏడుస్తున్నారు. "అక్కడి దారుణాలు చూశాక ఇప్పటికీ నా వెన్నులో వణుకు పుడుతోంది. మా ఇంటి గేట్ చాలా పాతది. ఎప్పుడు ఎవరు వచ్చి దాన్ని కూల్చేస్తారో లోపలికి వస్తారో అని భయపడిపోయాం. అందుకే అక్కడి నుంచి వచ్చేశాం. ఇక్కడే మా బంధువుల ఇంట్లో తల దాచుకుంటున్నాం. ఈ పాటికి మా ఇంటిని తగలబెట్టేసి ఉంటారు. వాళ్లంతా వచ్చి దాడులు చేస్తుంటే పోలీసులు పక్కనే ఉండి ఏమీ పట్టనట్టుగా ఉన్నారు. కేవలం వాళ్లను చూస్తూ ఉండిపోయారు. వాళ్లు ఎందుకలా చేస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. ఇళ్లు తగలబెట్టొద్దు

అని మాత్రమే చెబుతున్నారు తప్ప పోలీసులు వాళ్లను అడ్డుకోవడం లేదు"ఎన్నో ఏళ్లుగా ఉంటున్నప్పటికీ మణిపూర్ తమకు సురక్షిత ప్రాంతం కాదని కుకీలు భావిస్తున్నారు. ఎలాగోలా బతికి బయట పడితే చాలు అనుకునే పరిస్థితులు వచ్చాయి. నాగాలాండ్ నుంచి మళ్లీ మణిపూర్‌కి వస్తారా అన్న ప్రశ్నకు వాళ్ల దగ్గర సమాధానం లేదు. తమ భవిష్యత్ ఏంటో అర్థం కావడం లేదని కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. విద్యార్థుల పరిస్థితైతే మరీ దారుణంగా ఉంది. ఉన్నట్టుండి అర్ధరాత్రి తమ ఇళ్లపై దాడులు మొదలయ్యాయని, అప్పటికప్పుడు అన్నీ వదిలేసి నాగాలాండ్‌కి వచ్చామని వివరిస్తున్నారు. చదువుకోడానికి వీల్లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం జోక్యం చేసుకుని శాంతియుతంగా ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. చాలా మంది బాధితుల ఇళ్లు మంటల్లో కాలి బూడిదైపోయాయి. అందుకే రెండు రోజుల పాటు కొండ ప్రాంతాల్లో నడుచుకుంటూ నాగాలాండ్‌కి చేరుకుంటున్నారు. కొంత మంది పొలాలనూ మైతేయి వర్గ ప్రజలు లాక్కుంటున్నారు. వందలాది ఇళ్లు బూడిదయ్యాయి.

## గులాబీ గూటికి మరాఠ నేతలు

**ముంబై :**

ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని విస్తరించేందుకు అనేక వ్యూహాలు రచిస్తున్నారు. పలు రాష్ట్రాలకు చెందిన నాయకులను కలుపుకునే పనిలో ఉన్నారు. ముఖ్యంగా ఇటీవల మహారాష్ట్రకు ఆయన ఎక్కువగా వెళ్తూ అక్కడి నాయకులను తమ పార్టీ వైపు తిప్పుకుంటున్నారు. తాజాగా మహారాష్ట్రకు చెందిన వివిధ పార్టీలోని నాయకులు చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. అదే రాష్ట్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, చక్కెర కర్మాగారాల యజమాని.. మరాఠా థన్‌కర్ సామజిక వర్గంలో పట్టున్న బాలాసాహెబ్ కన్నవార్ బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే ఉస్మానాబాద్ జిల్లాకు చెందిన రైతు ఉద్యమ నాయకుడు కిషన్ హరిశ్చంద్ర కశీద్, పలువురు శివసేనలు చేరారు.మరోవైపు ఉస్మానాబాద్ జిల్లా ఆర్ఎస్‌పీ ప్రెసిడెంట్ ఓంకార్ నికమ్, కాంగ్రెస్

నాయకుడు విశ్వజిత్ షిండే బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. అలాదే ఆర్ఎస్‌పీ మహారాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మాణిక్ పోలా, ఛత్రపతి సేన రాష్ట్ర అధ్యక్షుడు రోహిత్ బాహూ మాల్మే తదితరులు పార్టీలో చేరారు. సీఎం కేసీఆర్ సమక్షంలో జరిగిన ఈ పార్టీ చేరికలో సమావేశంలో మహారాష్ట్ర బీఆర్ఎస్ ఇంఛార్జి కల్వకుంట్ల వంశీధర్ రావు, స్టీరింగ్ కమిటీ సభ్యుడు శంకరన్న డోండే తదితరులు పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ మహారాష్ట్రలో తమ పార్టీని రంగలోకి దింపనున్నట్లు స్పష్టంగా కనబడుతుంది. అయితే ఎన్నికలు దగ్గిరికొస్తున్నందున ఇంకా ఏ రాష్ట్రాల్లోని నాయకులు బీర్ఎస్‌లో చేరుతారని ఆసక్తి నెలకొంది.

**ఆగస్ట్ 1 మహారాష్ట్రకు కేసీఆర్**

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆగస్ట్ 1న మహారాష్ట్రలో పర్యటించనున్నారు. మహారాష్ట్ర దళిత నేత అన్నా బావ్ సాటే జయంతి ఉత్సవాల్లో కేసీఆర్ పాల్గొననున్నారు. అనంతరం కొల్లాపూర్ లోని మహాలక్ష్మీ అమ్మవారిని దర్శించుకుంటారు. ఆ తర్వత సాహు మహారాజ్ మనవడిని కేసీఆర్ కలవనున్నారు. అనంతరం హైదరాబాద్ నగరానికి తిరుగు పయనం అవుతారు. మహారాష్ట్రలో కేసీఆర్ ఒక్కరోజు పర్యటన చేయనున్నారు.



## రియాల్టీకి దూరంగా సూపర్ స్టార్..?

**చెన్నై :**

రజినీకాంత్ రియాలిటీలోకి రాలేకపోతున్నారా..? తగ్గిన తన ఇమేజ్ ఒప్పుకోలేకపోతున్నారా లేదంటే పడిపోయిన మార్కెట్‌ను పట్టించుకోకుండా రెమ్యునరేషన్ విషయంలో కొండెక్కి కూర్చుంటున్నారా..? తమిళనాట రజినీకాంత్ విషయంలో ఏం జరుగుతుంది.. అక్కడి నిర్మాతలు సూపర్ స్టార్‌ను భరించలేకపోతున్నారా..? ఇలాంటి ప్రశ్నలు చాలానే వస్తున్నాయిప్పుడు. మరి దానికి రీజన్ ఏంటి..? తెలియాలంటే ఈ స్టోరీలోకి వెళ్లాల్సిందే..ఒకప్పుడు రజినీకాంత్ నుంచి సినిమా వచ్చిందంటే నిజంగానే దుమ్ము ధూళి అన్నట్లుండేది పరిస్థితి. టాక్‌తో పనిలేకుండా కలెక్షన్స్ కుంభవృష్టి కురిసేది.. టాక్ జనాల్లోకి వెళ్లేలోపు నిర్మాతలకు పెట్టిన పెట్టుబడి వచ్చేసేది. కానీ ఇప్పుడలా లేదు.. మారిన కాలంతో పాటు ట్రేడ్ లెక్కలు.. ట్రెండ్ రెండూ మారాయి. దాంతో పాటు రజినీ ఇమేజ్‌తో పాటు మార్కెట్ కూడా పడిపోయింది. రజినీ సినిమాలకు ఒకప్పుడున్న మార్కెట్ ఇప్పుడు లేదనేది కాదనలేని వాస్తవం. తమిళనాట ప్రస్తుతం విజయ్, అజిత్ టాప్‌లో ఉన్నారు. వాళ్ల సినిమాలకే అత్యధిక వసూళ్లు కూడా వస్తున్నాయి. కబాలి తర్వాత తమిళంలో రజినీకి హిట్ లేదు.. తెలుగులో అయితే కబాలి కూడా ఫ్లాపే. కాలా, పేట, 2.0, దర్బార్, అన్నాత్తే.. ఇలా వచ్చిన సినిమా వచ్చినట్లు చాప చుట్టేసింది.. కానీ రజినీ రెమ్యునరేషన్ మాత్రం అలాగే ఉండిపోయింది.ఇప్పటికీ ఒక్కో సినిమాకు కనీసం 80 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటున్నారు రజినీ. తన సినిమాలకు అయ్యే బిజినెస్ కంటే ఎక్కువ పారితోషికం అడుగుతున్నారనేది రజినీపై వస్తున్న కంప్లైంట్. అప్పుడంటే మార్కెట్ భారీగా ఉండేది కానీ ఇప్పుడలా కుదరదు. బడ్జెట్‌లో 80 శాతం ఆయనకే వెళ్తుంటే.. బిజినెస్ వర్కవుట్ కావట్లేదు. కానీ రజినీ మాత్రం రియాలిటీలోకి రావట్లేదని తెలుస్తుంది. ఒకప్పుడు రజినీ సినిమాలకు తమిళంతో పాటు తెలుగు మార్కెట్ అదనం. కానీ కొన్నేళ్లుగా అదీ పడిపోయింది. జైలర్‌కు కూడా బిజినెస్ తక్కువగానే జరుగుతుంది. కానీ దీనికి కూడా ఆయన భారీ పారితోషికమే అందుకున్నారు. రాబోయే జ్ఞానవేల్ సినిమాకు రికార్డ్ రెమ్యునరేషన్ అందుకుంటున్నారు. రియాలిటీలోకి వస్తే గానీ.. రజినీకి హిట్స్ వచ్చేలా లేవు.

## లబ్ధిదారులకే డబుల్ బెడ్రూం ఇవ్వాలి

### పీర్జాదిగూడ నగర తెదేపా పార్టీ అధ్యక్షుడు కూతాడి నర్సింహ

**జయభేరి, మేడిపల్లి :**

మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్వతాపూర్ 60 గజాల ప్లాట్లు కోల్పోయిన వారికి ఆ స్థలంలోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి ఇప్పుడు ఇవ్వకపోవడంతో భాదకారమని పీర్జాదిగూడ నగర తెదేపా పార్టీ అధ్యక్షుడు కూతాడి నర్సింహ మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2007 సంవత్సరంలో బాధితులకు 60 గజాల ప్లాట్లు ఇచ్చి తర్వాత అదే స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి మీకే ఇస్తామని చెప్పి ఇప్పుడు అట్టి బాధితులకు ఇవ్వకుండా అధికార పార్టీ నాయకులు బయట వ్యక్తులకు ఇవ్వడం చాలా బాధాకరమని వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్ లక్కీ డ్రా ఎవరైతే అర్హులనుగా గుర్తించారో వారి ముందే ఈ లక్కీ డ్రా తీయాలని డిమాండ్ చేశారు. లక్కీ డ్రా తీసిన తర్వాత ఆరు నెలల తర్వాత రెవెన్యూ అధికారులు ఎలాంటి హడావుడి చేయకుండా ఇవ్వడం పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు.

## పేదలకు ఇండ్లు

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ :**

మహబూబ్ నగర్ లో జరిగే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ ర్యాలీలో పాల్గొనేందుకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మహబూబ్ నగర్ బయలుదేరారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ పేదల కల.. డబుల్ బెడ్రూం ఇండ్లు పేదలకు అందించే వరకు మా పోరాటం సాగుతుంది . రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి పేదలను మోసం చేసింది. కేంద్రం 'పీఎం ఆవాజ్ యోజన' కింద ఇచ్చే నిధులను ఏం చేస్తున్నారు. ఇండ్లు కట్టరు.. కట్టిన వాటిని అర్హులకు పంచరు. కట్టిన ఇండ్లు పాడవుతున్నా పేదలకు ఇవ్వకపోవడం కేసీఆర్ అహంకారానికి నిదర్శనమని అన్నారు. కిషన్ రెడ్డికి శంషాబాద్ లో బీజేపీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

## తమ్మిలేరులో పడి ఇంటర్ విద్యార్థి మృతి

**ఏలూరు :**

ముసునూరు మండలం ఎల్లాపురం గ్రామంలో శనివారం తమ్మిలేరు వాగులో ఈతకు వెళ్ళిన ఒక విద్యార్థి వాగులో పడి మరణించాడు. ముసునూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థులు ఎల్లాపురం గ్రామ సమీపంలో ఈత కొట్టేందుకు తమ్మిలేరు వాగు వద్దకు వెళ్లారు. నలుగురిలో నర్రా శ్రీబాబు (17) వాగు నీటిలో కొట్టుకుపోయాడు. మిగతా ముగ్గురు వెంటనే గ్రామస్థులకు సమాచారం అందించారు. వాగులో శ్రీబాబు కోసం గ్రామస్తులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ లోగా పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది కూడా సంఘటనా స్థలానికి చేరుకుని గాలించగా వాగులో ఏర్పడిన ఒక గొయ్యిలో శ్రీబాబు మృతదేహాన్ని గుర్తించి వెలికితీసారు. మృతదేహాన్ని నూజివీడు ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం కు తరలించారు. మృతుడు ఏలూరులోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడని పోలీసులు తెలిపారు. ముసునూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

### బాధిత మహిళలకు సత్వర న్యాయం అందేలా చూడాలి

# కేంద్రాన్ని నిలదీసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ :**

హింసాకాండతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో మహిళలపై మే ప్రారంభం నుంచి జరుగుతున్న అమానుషాలపై ఎన్ని ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారని కేంద్రాన్ని సుప్రీంకోర్టు సోమవారంనాడు నిలదీసింది. సీబీఐ, సిట్‌కు దర్యాప్తు అప్పగించినంత మాత్రన సరిపోదని, బాధిత మహిళలకు సత్వర న్యాయం అందేలా చూడాలని, ఇప్పటికే మూడు నెలలు గడిచిపోయాయని భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఇంతవరకూ ప్రభుత్వం ఏమి చేసిందనే దానిపైనే సుప్రీంకోర్టు జోక్యం చేసుకునే విషయం ఆధారపడి ఉంటుందని, ప్రభుత్వ చర్యలతో సంతృప్తి చెందినట్లయితే తాము జోక్యం చేసుకోవాల్సి అవసరం ఉంటుందని సీజేఐ అన్నారు. దీనిపై కేంద్రం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదన వినిపిస్తూ, మణిపూర్ హింసపై జరుగుతున్న విచారణను సుప్రీంకోర్టు పర్యవేక్షించేందుకు కేంద్రానికి ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. సీజేఐతో పాటు జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసం ముందు మణిపూర్ హింసకు సంబంధించిన పలు పిటిషన్లు విచారణకు వచ్చాయి. వీటిపై సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించింది. మే 4న విడుదలైన వీడియోలో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, ఆ ఇద్దరు బాధిత మహిళల తరఫున సీనియర్ అడ్వకేట్ కపిల్ సిబాల్ వాదన వనిపించారు. ఈ కేసును సీబీఐ విచారించాలన్న కేంద్రం అభిప్రాయంతో పాటు, అసోం రాష్ట్రానికి కేసు బదిలీ చేయాలన్న విషయంలోనూ బాధిత మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారని, ఇందుకు వారు అంగీకరించడం లేదని సిబాల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీనిపై తుషార్ మెహతా స్పందిస్తూ, అసోంకి కేసును బదిలీ చేయాలని తాము చెప్పలేదన్నారు. వేరే రాష్ట్రమని మాత్రమే ప్రస్తావించామని తెలిపారు. సీబీఐ విచారణను సిబాల్ వ్యతిరేకిస్తూ, అసోంకి కాకుడా వేరే రాష్ట్రానికి కేసు బదిలీ చేయాలన్నారు. మణిపూర్‌లో లైంగిక వేధింపులు ఆగలేదని, రిలీఫ్ క్యాంపులు దారుణంగా ఉన్నాయని, శాంతిభద్రతలను తిరిగి పాదుకొలపడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. బాధితులు పదేపదే కోర్టుకు రాలేరని, విచారణకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టును కోరారు.

**ప్యాకేజీ ప్రకటించారా?**

దీనిపై సీబీఐ స్పందిస్తూ, మే 3వ తేదీ నుంచి అల్లర్లు మొదలయ్యాయని అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఎన్ని ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారో చెప్పాలని, మణిపూర్‌లో ఇళ్ల పునర్నిర్మాణానికి కేంద్రం ఎలాంటి ప్యాకేజీ ప్రకటించిందని ప్రశ్నించారు. సీఐఐకి, సిట్‌కు కేసును అప్పగించిన మాత్రన సరిపోదని, బాధితులకు నేరుగా, సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. మణిపూర్‌లో ఇటువంటి ఘటన (వీడియో ఘటన)లు ఒకటి మాత్రమే జరగలేదని, మహిళలపై హింస విషయంలో విస్తృత యంత్రాగాన్ని రూపొందించాలని ఆదేశించింది. బాధిత మహిళలు, మహిళా న్యాయమూర్తులు, డొమైన్ ఎక్స్‌పర్ట్‌లతో ఒక కమిటీ వేయడం ఒక మార్గమని అన్నారు. దీనిపై సిబాల్ స్పందిస్తూ, సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు సాగాలని ధర్మాసనాన్ని కోరారు. ఈ విషయంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఎస్‌జీ తుషార్ మెహతా కోర్టుకు విన్నవించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం తదుపరి విచారణను మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేసింది.

# రాజకీయాలంటే వ్యాపారం కాదు

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి కమిషన్ తీసుకున్నానని ఎవరైనా అంటే రాజకీయాల నుంచి తక్షణం రిటైర్ అవుతా

**ముంబై :**



రాజకీయాలంటే వ్యాపారం కాదని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి అన్నారు. కమిషన్‌గా తాను ఏరోజూ ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని చెప్పారు. కమిషన్ తీసుకున్నానని ఎవరైనా అంటే రాజకీయాల నుంచి తక్షణం రిటైర్ అవుతానని అన్నారు. తన చిన్ననాటి ముచ్చట్లు, తన అభిరుచులు, ఇవాల్టి రాజకీయాలతో సహా పలు ఆసక్తికరమైన విషయాలను ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. హిందీ, మరాఠీ, ఆంగ్లంలో తన ప్రసంగిస్తుంటానని, ప్రజలు తన ప్రసంగాలను యూట్యూబ్‌లో వింటుంటారని గడ్కరి తెలిపారు. అమెరికాలో ఎక్కువ మంది తన ప్రసంగాలు వింటుంటారని, ప్రతి నెలా యూట్యూబ్ నుంచి తనకు రూ.3 లక్షల వరకూ వస్తుందని చెప్పారు. భగవంతుడికి తనపై ఎంతో కరుణ ఉందని అన్నారు. ఏమాటైనా ముక్కుసూటిగా చెప్పడానికే తాను ఇష్టపడతానని తెలిపారు. ఉద్యోగం చేయడం కంటే, పదిమందికి ఉద్యోగం కల్పించాలనే ఆలోచన తనకు చిన్నప్పటి నుంచి ఉందని, తన తల్లిదండ్రులు లాయర్‌గా చూడాలని కోరుకున్నప్పుడు తాను ఇదే విషయం వారికి చెప్పానని గుర్తుచేసుకున్నారు. కులం, మతం, భాష పేరుతో ఎవరూ గొప్పవాళ్లు కారని, ప్రవర్తనలక్షణాల వల్లే ఎవరైనా గొప్పవాళ్లవుతారని అన్నారు.

**కుల రాజకీయాలకు వ్యతిరేకం**

కులం గురించి తాను ఎప్పుడూ మాట్లాడనని, తాను ఒక నేతనని, తనకు అన్ని కులాల ఓట్లు కావాలని. అందరూ తనకు సోదరులైనని అన్నారు. కులం గురించి మాట్లాడే వాళ్లను దూరంగా ఉంచమని తాను చెబుతుంటానని తెలిపారు. ఇవాళ తాను ఎలాంటి బిజినెస్ చేయడం లేదని, ఇంతవరకూ చేసిన బిజినెస్ రెండున్నర వేల కోట్ల టర్నోవర్ ఉంటుందని చెప్పారు. తాను బిజినెస్ ప్రారంభించినప్పుడు 15,000 మందికి ఉద్యోగాలు ఇచ్చానని, వారిలో కనీసం 200 మంది తన కులానికి చెందిన వారు కారని అన్నారు. ఇవాళ రాజకీయాల్లో తమ వారికే టిక్కెట్లు ఇచ్చేకునే పరిస్థితి ఉందని సూటిగా చెప్పారు.

# లాలూకు ఈడీ షాక్.. కోట్ల విలువైన ఆస్తులు సీజ్

**న్యూఢిల్లీ జూలై 31**



భూములకు ఉద్యోగాల కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో రాష్ట్రీయ జనతాదళ్ అధినేత, కేంద్ర మాజీ రైల్వే శాఖ మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కు చెందిన ఆస్తులను ఎన్‌ఫోర్‌స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారంనాడు జప్తు చేసింది. న్యూ ఫ్రెండ్ కాలనీలోని రెసిడెన్షియల్ హౌస్‌తో పాటు లాలూ కుటుంబానికి చెందిన రూ.6 కోట్ల ఆస్తులను ఈడీ సీజ్ చేసింది. లాలూ ప్రసాద్ యాదవ్ కేంద్ర రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో ఆయన కుటుంబ సభ్యులు బీహార్‌లో విలువైన భూములు తీసుకుని రైల్వేలో ఉద్యోగాలు ఇచ్చారనే ఆరోపణలపై సీబీఐ, ఈడీ ప్రస్తుతం విచారణ జరుపుతున్నాయి. ఈ వ్యవహారంలో కోట్లాది రూపాయల కుంభకోణం చేటుచేసుకుందని దర్యాప్తు సంస్థల అభియోగంగా ఉంది. యూపీఏ ప్రభుత్వం 2009లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కుంభకోణం వెలుగుచూసింది. దీంతో రైల్వే మంత్రి పదవిని లాలూ కోల్పోయారు. అప్పటి రైల్వే మంత్రి మమతా బెనర్జీ ఈ కుంభకోణంపై సీబీఐ విచారణకు ఆదేశించారు. 2021లో తిరిగి ఈ కుంభకోణం పట్టాలెక్కింది. ప్రాథమిక దర్యాప్తు అనంతరం 2022లో లాలూ, ఆయన భార్య రబ్రీదేవి, కుమార్తెలు మీసా భారతి, హేమ యాదవ్‌లపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ప్రతిభ ప్రాతిపదికగా కాకుండా ఆశ్రితపక్షపాతంపై లాలూ కార్యాలయం నియామకాలు జరిపినట్టు విచారణలో వెల్లడైంది. రైల్వే మంత్రిగా లాలూ అధికార దుర్వినియోగానికి తన కుటుంబ సభ్యులు, సన్నిహితులకు లబ్ధి చేకూర్చారని దర్యాప్తు సంస్థలు చెబుతున్నారు.20042009 మధ్య పాట్నాకు చెందిన పలువురుని గ్రూప్‌డి పోస్టుల్లో రిక్రూట్ చేశారని ఎఫ్ఐఆర్‌లో సీబీఐ పేర్కొంది. ఈ పోస్టుల కోసం ఎలాంటి అడ్వర్‌టైజ్‌మెంట్లు ఇవ్వలేదని, రిక్రూట్‌మెంట్ నిబంధనలకు వ్యతిరేకంగా నియామకాలు జరిగాయని తెలిపింది. ముంబై, జబల్‌పూర్, కోల్‌కతా, జైపూర్, హాజీపూర్ వంటి వివిధ రైల్వే జోన్లలో అభ్యర్థుల నియామకాలు జరిగాయని పేర్కొంది. ఈ కుంభకోణం ద్వారా లక్ష చదరపుటడుగుల భూమిని కేవలం రూ.26 లక్షలకే లాలూ కుటుంబ సభ్యులు సేకరించారని, అయితే వీటి విలువ రూ.4.39 కోట్లపైమాటేనని సీబీఐ ఆరోపిస్తోంది.

కాగా, ఈడీ సైతం ఈ కుంభకోణానికి సంబంధించి ఢిల్లీ, పాట్నా, ముంబై, రాంచీలోని 24 ప్రాంతాల్లో ఇంతకుముందు గాలింపు చర్యలు జరిపింది. ఈ దాడుల్లో లెక్కల్లో చూపించని కోటి రూపాయల నగదును, విదేశీ కరెన్సీ, బంగారు నగలు స్వాధీనం చేసుకుంది.

## అంగరంగ వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**సెప్టెంబరు 18 నుండి 26 వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు**
**అక్టోబర్ 15 నుండి 23 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు**
**పురటాసి మాసం సెప్టెంబర్ 18 నుండి అక్టోబర్ 17 వరకు**
**భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు**
**టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి**

**తిరుమల, జూలై 31**

అధికమాసం కారణంగా ఈ ఏడాది సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో రెండు బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో, పురటాసి మాసం కూడా వస్తున్నందువల్ల భక్తుల రద్దీ అత్యధికంగా ఉంటుందని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి చెప్పారు . అన్నివిభాగాల అధికారులు జిల్లాయంత్రాంగం తో సమన్వయం చేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మంలతో కలిసి టీటీడీలోని అన్ని విభాగాల అధికారులతో సోమవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ, సెప్టెంబర్ 18 నుండి 26వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 15 నుంచి 23 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఒకటిన్నర నెల ముందుగానే ప్రారంభించినట్లు చెప్పారు. 15 రోజుల తరువాత, జిల్లా యంత్రాంగంతో సమీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన రోజుల్లో సెప్టెంబర్ 18న ధ్వజారోహణం ఉంటుందని, అదే రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ వేంకటేశ్వర స్వామికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. ముఖ్యమైన రోజుల్లో 22న గరుడ సేవ, 23న స్వర్ణరథం, 25న రథోత్సవం, 26న చక్రస్నానం, ధ్వజవరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. అదేవిధంగా నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 15న ప్రారంభమై 19న గరుడవాహనం, 22న స్వర్ణరథం, 23న చక్రస్నానంతో వస్తాయని చెప్పారు. ఇంజినీరింగ్ పనులు, అన్నప్రసాదం, దర్శనం, వసతి, పోలీసు, కళ్యాణకట్ట, రవాణా, హెచ్‌డిపిపి, ఉద్యానవనం, వైద్యం, ఆరోగ్యం, శ్రీవారి సేవకుల సమన్వయంతో టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగం భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించినట్లు ఈవో తెలిపారు. పురటాసి మాసం, రెండు బ్రహ్మోత్సవాలు కలిసినందున, ఈ సంవత్సరం భారీ యాత్రికుల రద్దీని అంచనా వేస్తున్నామని ఈవో చెప్పారు . పురటాసి పవిత్ర మాసం సెప్టెంబర్ 18న ప్రారంభమై అక్టోబరు 17న ముగుస్తుందన్నారు. సెప్టెంబరు 23, 30, అక్టోబర్ 7, 14 తేదీల్లో పురటాసి శనివారాలు జరుగుతాయని, ఈ రెండు బ్రహ్మోత్సవాలు , పురటాసి శనివారాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనం కల్పించేలా ప్రణాళిక రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించామని తెలిపారు.

## యువ చైతన్య ఫ్రెండ్స్ అసోసియేషన్ నూతన కమిటీ

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి డివిజన్ కమలా నగర్ లో యువ చైతన్య ఫ్రెండ్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నుకోబడిన సందర్భంగా ఈ రోజు క్యాంప్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. యువ చైతన్య ఫ్రెండ్స్ అధ్యక్షుడు శ్యామల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేతవత్ రామ్ నాయక్, ఉపాధ్యక్షులు సుంకు నితిన్, కేతవత్ శ్రీను నాయక్, పబ్బతి వెంకటేష్, కోశాధికారిగా కేశెట్టి కిషోర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ధరావత్ వెంకటేష్, కేతవత్ వినోద్. ఈ కార్యక్రమంలో శ్యామల సాయిలు, శ్యామల నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షరాలు నిర్మల, యువ నాయకులు ప్రభు, పన్నాబాయ్, ప్రశాంత్, ఆంజనేయులు, మాజీ అధ్యక్షులు రమేష్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కెప్టెన్ రాపోలు వీర రాజా రెడ్డి 21వ వార్షికోత్సవం సందర్భంగా హబ్సిగూడ లోని స్టేట్ నెం 8 వద్ద గల కెప్టెన్ విగ్రహానికి పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ తండ్రి కొండల్ రెడ్డి, కార్పొరేటర్లు సుభాష్ నాయక్, ఏంపల్ల అనంత రెడ్డి,నాయకులు బండారి రవీందర్, శ్యామల సాయిలు, బిల్డర్ యాదవ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.**

**జయభేరి, మేడిపల్లి**

## 'చంద్రముఖి 2'నుంచి రాఘవ లారెన్స్ ఫస్ట్ లుక్

స్టార్ కొరియోగ్రాఫర్, డైరెక్టర్, యాక్టర్ రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ 'చంద్రముఖి 2'. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. భారీ బడ్జెట్ చిత్రాలతో పాటు కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలను అందిస్తూ తమదైన గుర్తింపు సంపాదించుకున్న అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సీనియర్ డైరెక్టర్ పి.వాసు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. హారర్ జోనర్‌లో సరికొత్త సెన్సేషన్‌ను క్రియేట్ చేసిన చంద్రముఖి చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు 'చంద్రముఖి 2' సినిమాను రూపొందిస్తున్నారు. రాఘవ లారెన్స్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్ ను గమనిస్తే... రాజు వేషంలో రాఘవ లారెన్స్ కనిపిస్తున్నారు. ఆ లుక్ లో పొగరు, రాజసంతో పాటు కూర్తత్వం కూడా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. 2005లో పి.వాసు దర్శకత్వంలో రూపొందిన 'చంద్రముఖి' సినిమా ఎంత పెద్ద బ్లాక్ బస్టర్ హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే. దానికి సీక్వెల్‌గా 'చంద్రముఖి 2' రానుంది. భారీ బడ్జెట్‌తో లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్ నిర్మిస్తోన్న 'చంద్రముఖి 2' చిత్రాన్ని వినాయక చవితి సందర్భంగా విడుదల చేస్తున్నారు. ఆస్కార్ విన్నర్ ఎం.ఎం.కీరవాణి సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ మూవీకి ఆర్. డి.రాజశేఖర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జాతీయ అవార్డ్ గ్రహీత తోట తరణి ప్రొడక్షన్ డిజైనర్, ఆంథోని ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు.



## 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్'.. 'డేంజర్ పిల్ల' లిరికల్ సాంగ్

హీరోయిన్ శ్రీలీలను చూసి హీరో నితిన్ 'డేంజర్ పిల్ల..' అని అంటున్నారు మరి. అసలు నితిన్‌ను అంతలా శ్రీలీల ఎందుకు భయపెట్టిందనే విషయం తెలుసుకోవాలంటే 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. టాలెంటెడ్ యాక్టర్ నితిన్ కథానాయకుడిగా రూపొందుతోన్న చిత్రం 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్'. లైన్. రైటర్ డైరెక్టర్ వక్కంతం వంశీ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే 60 శాతానికి పైగా చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ మూవీ డిసెంబర్ 23న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ కానుంది. ఆగస్ట్ 2న ఈ సినిమా నుంచి 'డేంజర్ పిల్ల...' అనే లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేస్తున్నారు. ఈ సాంగ్‌కు సంబంధించిన ప్రోమోను మేకర్స్ సోమవారం రోజున విడుదల చేశారు. మ్యూజికల్ జీనియస్ హరీష్ జైరాజ్ సంగీతం అందిస్తోన్న ఈ మూవీలోని 'డేంజర్ పిల్ల..' సాంగ్‌ను కృష్ణకాంత్ రాయగా, అర్మాన్ మాలిక్ ఆలపించారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. నితిన్ ఇప్పటి వరకు చేయనటువంటి పాత్రలో ఆకట్టుకోబోతున్నారని, కచ్చితంగా ఆయన అభిమానులనే కాదు, ప్రేక్షకులను కూడా నితిన్ తన బ్రిలియంట్ పెర్ఫామెన్స్‌తో మెప్పించనున్నారు. క్యారెక్టర్ బేస్డ్ స్క్రిప్ట్‌తో.. కిక్ తర్వాత ఆ రేంజ్ జోన్‌లో తెరకెక్కుతోంది. ఆడియెన్స్‌కి రోలర్ కోస్టర్‌లాంటి ఎక్స్‌పీరియెన్స్‌నిస్తూ నవ్విస్తూనే సర్‌ప్రైజ్‌లతో సినిమా మెప్పించనుంది'' అని డైరెక్టర్ వక్కంతం వంశీ అన్నారు. శ్రేష్ఠ్ మూవీస్, ఆదిత్యమూవీస్ & ఎంటర్ టైన్‌మెంట్స్, రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌స్‌పై సుధాకర్ రెడ్డి, నికితా రెడ్డి ఈ మూవీని నిర్మిస్తున్నారు.

## 'స్పార్క్ L.I.F.E' ఆగస్ట్ 2న టీజర్

విక్రాంత్, మెహరీన్ పిర్జాదా, రుక్సర్ థిల్లాన్ హీరో హీరోయిన్‌స్‌గా భారీ బడ్జెట్‌తో రూపొందుతోన్న ప్రెస్టేజియస్ మూవీ 'స్పార్క్ L.I.F.E'. యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. సినిమా అనౌన్స్‌మెంట్ రోజు నుంచి అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ఈ సినిమా టీజర్‌ను ఆగస్ట్ 2న సాయంత్రం 6 గంటల 45 నిమిషాలకు విడుదల చేస్తున్నట్లు నిర్మాతలు తెలిపారు. సోమవారం రోజున టీజర్‌కు రిలీజ్‌కు సంబంధించిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌ను గమనిస్తే విక్రాంత్ ఇన్‌టెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు. తన చేతిలో మాస్క్ ఉంది. డార్క్ టోన్‌తో ఉన్న ఈ పోస్టర్ ప్రతీ ఒక్కరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'స్పార్క్' మూవీ షూటింగ్ అంతా పూర్తయ్యింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పుడు టీజర్ ఎలా ఉంటుందా? అనే ఆసక్తి అందరిలోనూ క్రియేట్ అయ్యింది. F3లో మెప్పించిన బ్యూటీఫుల్ మెహరీన్ ఫిర్జాదా ఇందులో కథానాయిక. అలాగే రుక్సర్ థిల్లాన్ కూడా ఇందులో హీరోయిన్‌గా మెప్పించనుంది. విక్రాంత్ ఈ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌తో హీరోగా పరిచయం అవుతున్నారు. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్ దర్శక నిర్మాణంలో అన్ కాంప్రమైజ్‌డ్‌గా రూపొందుతోన్న ఈ యూనిట్ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ సినిమాకు 'హృదయం' ఫేమ్ హేషం అబ్దుల్ వహాబ్ సంగీతాన్ని అందిస్తున్నారు. మలయాళ విలక్షణ నటుడు గురు సోమసుందరం కీలక పాత్రలో అలరించబోతున్నారు. ఇంకా ఈ చిత్రంలో నాజర్, సుహాసిని మణిరత్నం, వెన్నెల కిషోర్, సత్య, శ్రీకాంత్, కిరణ్ అయ్యంగార్, అన్నపూర్ణమ్మతదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ అవుతుంది.

## మెగాస్టార్ 'భోళా శంకర్' కు పనిచేయడంతో నా డ్రీమ్ నెరవేరింది -మహతీ స్వరసాగర్

**మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మెగా మాస్-యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్'. స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో తమన్నా భాటియా కథానాయికగా నటిస్తుండగా, చిరంజీవి సోదరిగా కీర్తి సురేష్ నటిస్తున్నారు. రామబ్రహ్మం సుంకర ఈ భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్ ను నిర్మిస్తున్నారు. రెండు రోజుల క్రితం విడుదలైన ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటి వరకు 14.5 M+ వ్యూస్ తో వీడియో టాప్ ట్రెండింగ్‌లో ఉంది. సంగీత దర్శకుడు మణిశర్మ వారసుడు కీబోర్డ్ ప్లేయర్ మహతీ స్వరసాగర్. ఛలో, భీష్మ, జాదూగాడు వంటి సినిమాలకు సంగీతాన్ని అందించి సంగీత దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత పలు సినిమాలు చేస్తూ తాజాగా మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళా శంకర్ కు బాణీలు సమకూర్చారు. ఆగస్టు 11న విడుదలకానున్న ఈ సినిమా గురించి ఆయన పలు విషయాలు విలేకరులతో పంచుకున్నారు. చిరంజీవి గారి సినిమా అంటేనే ఎవరెస్ట్ ను భుజాలపై మోసినట్లు ఉంటుందిగా? సంగీతం అనగానే మీకెలా అనిపించింది? ఆయన సినిమా అంటే భుజాలపై వేసుకుని చేయాలి. ప్రతీదీ కేర్ తీసుకోవాలి.**

**చిరంజీవితో సినిమా అగానే మీ ఫస్ట్ రియాక్షన్ ఏమిటి?**
ఫస్ట్ షాక్ అయ్యాను. నాన్న బర్త్‌డే రోజు మెహర్ రమేష్ హాజరయ్యారు. ఆ సందర్భంలో చిరంజీవిగారి సినిమా నువ్వు చేస్తున్నావ్ అని అన్నారు. నేను నమ్మలేదు. జోక్ చేస్తున్నారు అని భావించా. కానీ తర్వాతరోజు కథ చెప్పారు. షాక్ తోపాటు నా కల నిజమైంది అనిపించింది.

**ఈ సినిమాకు ప్రిపరేషన్ ఎలా జరిగింది?**
గతంలోని సంగీతాన్ని బాగా పరిశీలించి అందులో ఎంతవరకు నేను చేయగలను. నా నుంచి కొత్తగా ఏమి చెప్పగలనేది బిగ్ టాస్క్. అంతకుముందు సీనియర్ సంగీత దర్శకులు బాగా బాణీలు కూర్చారు. అందుకే వైవిధ్యంగా వెళ్ళాలని కసరత్తు చేశా.

**పెద్ద రిఫరెన్స్ మీ ఇంట్లోనే వుందికదా?**
అవును. దానితోపాటు పెద్ద ఒత్తిడి కూడా వుంది. నాన్న కాంబినేషన్ లో బ్లాక్ బస్టర్‌లు వున్నాయి. కనుక ఒక రేంజ్‌లో నా పనితనం చూపించాలని చాలా ప్రిపరేషన్ చేశా.

**నాన్న సలహాలు ఏమైనా ఇచ్చారా?**
సహజంగా నేను ఏ సినిమాకు తీసుకోలేదు. కానీ ఈ సినిమాకు తప్పలేదు. ఇంతకుముందు కళ్యాణ్‌మాలిక్, కిరణ్ దగ్గర కీబోర్డ్ ప్లేయర్ గా పనిచేశాను. నాన్నా దగ్గరకూడా పనిచేశాను. వారి ప్రభావం బాగా నాపై ఉంది. నాకంటూ ఒక స్టయిల్ నిరూపించుకోవాలని చేసిన ప్రయత్నం ఈ సినిమా. ఈ సినిమా ట్యూన్ కట్టాక ప్రతీదీ నాన్నకి వినిపించాను. ఇంకా ఏమైనా బెటర్ చేయాలా! అని అడిగాను. ఆయన తగు సూచనలు ఇచ్చారు. ఎంత మాస్ సాంగ్ వున్నా మెలోడి వుండాలి. అదే నిన్ను పదేళ్ళ తర్వాతైనా నిన్ను గుర్తిస్తుంది. అది మిస్ కావద్దు అనేవారు. తు.చ.తప్పకుండా పాటిస్తున్నా.

**మణిశర్మ చిరంజీవికి బ్లాక్ బస్టర్ లు ఇచ్చారు? మరి మీరు చేసిన ప్రత్యేకత ఏమిటి?**
నాన్న చేసిన స్టాలిన్, ఆచార్య సినిమాలలో మోడ్రన్ సౌండ్ అనేది చేయడానికి సాధ్యపడలేదు. పైగా స్టైలిష్ దర్శకుడు మెహర్ రమేష్ వుండడంతో కొత్త ఆలోచనలతో సౌండ్ క్రియేట్ చేయడానికి ప్రయత్నం చేశాను.

**ఈ సినిమాలో సాంగ్స్, బ్యాక్‌గ్రౌండ్ ఏ స్థాయిలో వుంటుందని భావిస్తున్నారు?**
బ్యాక్‌గ్రౌండ్ అనేది సందర్భానుసారంగా చేయాల్సివుంటుంది. చిరంజీవి పాటలంటే కొని లిమిటేషన్స్ వుంటాయి. డాన్స్ మూవ్‌మెంట్ పరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకున్నాను. వేదాళం సినిమా చూశా. అందులో అనిల్ ఇచ్చిన సంగీతం అద్భుతంగా వుంది. దాన్నుంచి నేను చిరంజీవికి నేను ఏమి చేయగలను అనే దానిపై ఎక్కువగా ఫోకస్ పెట్టాను. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ బాగా ఇచ్చాను.

**చిరంజీవి గారి ఇంట్రడక్షన్ ఎలా తీసుకున్నారు?**
రాప్ థీమ్ ఒకటి తీసుకున్నాను. అది ఇంకా రిలీజ్ కాలేదు. మోడ్రన్ సౌండ్‌తో తీసుకునే ప్రయత్నం చేశాను.

**సంగీత్ లో ఫోక్ సాంగ్ చేయాలనే ఆలోచన ఎవరిది?**
మెహర్ రమేష్ ఐడియా అది. అది ముందుగా బిట్ సాంగ్ అనుకున్నాం. కానీ తర్వాత ఫుల్ సాంగ్ గా మారింది. ట్యూన్ కు తగినవిధంగా వుంటుంది.

**భోళాశంకర్ జర్నీలో చిరంజీవిగారి నుంచి ఏ సూచనలు లభించాయి?**
ఈ సినిమా ట్రావెల్‌లో చిరంజీవిగారు చాలా ఐడియాలు ఇచ్చారు. మొదటిది.. ఆయన్ను కలవడమే గొప్ప అనుభవం. స్టూడియోనుంచి రెండేళ్ళనాడు ట్యూన్ రెడీ చేసుకుని చిరంజీవికి వినిపించాలనుకున్నప్పుడు జర్నీలో చాలా టెన్షన్ పడ్డా. ఒప్పుకుంటారో లేదో అనే ఆలోచన వుండేది. అలా ఓరోజు సెట్ లో కలిసి ట్యూన్ వినిపించా. విన్నాక చెవిలో తుప్పు వదిలించావ్! అనే ప్రశంస చేశారు చిరంజీవిగారు. దాంతో మరింత ధైర్యంతో ముందుకు సాగాను.

**మిల్కీ బ్యూటీ సాంగ్ ఐడియా ఎవరిది?**
చిరంజీవిదే. ఎందుకంటే అప్పటికే అన్నీ మాస్ సాంగ్‌లు వున్నాయి. నాన్నా శైలిలో కొత్తగా ఏదైనా చేయ్ అని సూచించారు. మాస్ నుంచి కాస్త రిలీఫ్‌గా వుండాలని చెప్పగానే చేసిన పాటే అది. అలా ప్రతి పాటలో ఆయన ఇన్‌పుట్స్ వున్నాయి.

**ఈ సినిమాలో చిరంజీవికి నచ్చిన పాటలు ఏమిటి?**
జామ్ జామ్ జజ్జెనక.. మిల్కీబ్యూటీ పాటలు.

**చిరంజీవిని వెండితెరపై పాటలు చూసుకుంటే ప్రేక్షకుడిగా మీరేమి చెబుతారు?**
ఇంకా బెటర్ గా చూపిస్తే బాగుంటుంది అనిపిస్తుంది.

**నాన్నా ఆల్బమ్ లో ఆల్‌టైమ్ రికార్డ్ ఏమిటి?**
ఇంద్ర నెంబర్ వన్. మృగరాజు నా టాప్ ఫేవరేట్ సినిమా.

**ఈ జర్నీలో ఛాలెంజ్‌గా అనిపించిన సందర్భాలున్నాయా?**
ప్రతిరోజూ ప్రతీదీ ఛాలెంజ్.. మెహర్ రమేష్ ఇచ్చే సూచనలు లార్జర్‌దాన్ లైఫ్ అనేవారు. చలో, భీష్మ సినిమాలు చేస్తున్నప్పుడు అవి మెలోడీ కథలే. కానీ భోళాశంకర్ వచ్చేసరికి మాస్, క్లాస్ భిన్నంగా చేయాల్సింది. సవాల్ గా స్వీకరించి పనిచేశా.

**మీకంటూ గోల్ ఉందా?**
నేను మణిశర్మా అబ్బాయికంటే మహతీస్వరసాగర్ అనే పేరు తెచ్చుకోవడం ఇష్టం. మొదట్లో నా గోల్ కీబోర్డ్ ప్లేయర్ అవ్వడమే. అప్పట్లో అదే గొప్పది అనుకునేవాడిని. క్రమేణా నాన్న వారి టీమ్ పనిచేస్తున్న విధానం చూసి ఏదో సైంటిస్ట్‌లు ప్రయోగాలు చేస్తున్నట్లు అనిపించేది. అందుకే నాకంటూ కొత్త ప్రయోగాలు చేయాలని కొత్తగా వుండాలని గోల్ పెట్టుకున్నా.

**ఎ.కె.ఎంటర్‌టైన్‌మెంట్ బేనర్‌లో చేయడం ఎలా అనిపించింది?**
ఇంతకుముందు జాదుగాడు సినిమా చేశాను. అప్పట్లో అది చిన్న సినిమా. కానీ చిరంజీవితో అనేసరికి పెద్ద సినిమా అయింది. దానికి తగినట్లు ఫ్రీడమ్ కూడా వుంటుంది. నేను రీ కంపోజ్‌చేయాలన్నా అవకాశం వుంటుంది. అంత ఫ్రీడమ్ ఇచ్చిన సంస్థ అది.

**నాన్నా పాటల్లో రీమిక్స్ చేయాలంటే ఏది చేస్తారు?**
ఇంద్రలో రాధే గోవిందా పాట చేయాలనుంది. అది కూడా రామ్ చరణ్‌తోనే సూట్ అవుతుంది.

**కొత్త సినిమాలు?**
నారా రోహిత్ నటిస్తున్న ప్రతినిధి 2, గోపీచంద్ తో ఓ సినిమా, అలాగే నా స్నేహితుడు దర్శకుడిగా మరో సినిమా.

**మీకు ఏ జోనర్స్ అంటే ఇష్టం?**
నాకు ఆప్ బీట్ సినిమాలంటే ఇష్టం. థ్రిల్లర్ కథలకు బ్యాక్‌గ్రౌండ్ ఇవ్వగలను. కిన్నెరసానిలో ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ లాంటిది మరీ ఇష్టం.

**ప్రీ రిలీజ్ కు స్టేజీమీద కనిపిస్తారా?**
నేనంటూ ఏమిటో ప్రేక్షకులకు తెలిసాక బయటకు రావాల నేదే నా ఫీలింగ్. భోళాశంకర్ ప్రీరిలీజ్ కు స్టేజీమీదకు వచ్చి మాట్లాడితే అదే గ్రేటెస్ట్ ఎచీవ్‌మెంట్.

**ఈ ఆల్బమ్ లో మీ భార్య కూడా ఇన్‌వాల్వ్‌మెంట్ వుందికదా?**
అవును. తను మంచి క్రిటిక్. అసలు విమర్శకులంతా మా ఇంట్లోనే వున్నారు. ఏదైనా ట్యూన్ కడితే ఇక్కడే పోస్ట్ మార్టం చేసేస్తారు. మా మదర్ మొహంమీద చెప్పేస్తుంది. వారిని దాటి వచ్చిందంటే గొప్ప రిలీఫ్ నాకు. అందుకే వారంటే గొప్ప గౌరవం.

## 'గాండీవధారి అర్జున' నుంచి మెలోడీ సాంగ్ 'నీ జత్తై..'

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తోన్న హై వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'గాండీవధారి అర్జున'. స్టైలిష్ ఫిల్మ్ మేకర్ ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. సాక్షి వైద్య హీరోయిన్. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఆగస్ట్ 25న భారీ రేంజ్‌లో విడుదల చేస్తున్నారు నిర్మాతలు. రీసెంట్‌గా 'గాండీవధారి అర్జున' సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేయగా..అప్పటికే ఉన్న అంచనాలను ఇది రెట్టింపు చేసింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి 'నీ జత్తై...' అనే రొమాంటిక్ సాంగ్‌ను విడుదల చేశారు. వరుణ్ తేజ్, సాక్షి వైద్యల మధ్య సాగే పాట ఇది. మిక్కీ జె.మేయర్ సంగీత సారథ్యంలో వస్తోన్న 'గాండీవధారి అర్జున' చిత్రంలో నీ జత్తై.. మెలోడీ సాంగ్‌ను ఎల్వ్యా, నకుల్ అభయంకర్ పాడారు. పాట విన సొంపుగా ఉంది. కచ్చితంగా ఈ సీజన్‌లో ఇది ట్రెండింగ్ సాంగ్ అవుతుందని అందరూ అంటున్నారు. సరికొత్త యాక్షన్ సీక్వెన్సులతో ఇన్‌టెన్స్ యూనిక్ స్టోరీ లైన్‌తో సినిమా అందరినీ మెప్పించడానికి సిద్ధమవుతోంది. ఇందులో వరుణ్ తేజ్‌తో పాటు సాక్షి వైద్య కూడా స్పెషల్ ఏజెంట్‌గా కనిపించనుంది. సీనియర్ నటుడు నాజర్ ఇందులో కీలక పాత్రలో నటించారు. సినిమాలోని యాక్షన్ సన్నివేశాలు మేజర్ హైలైట్‌గా నిలవనున్నాయి. ఇప్పటి వరకు చూడని సరికొత్త లుక్‌లో వరుణ్ తేజ్ కనిపించబోతున్నారు. వరుణ్‌తేజ్ కెరీర్‌లో అత్యంత భారీ చిత్రంగా.. యూరోపియన్ దేశాలతో పాటు యు.ఎస్.ఎలోనూ షూటింగ్‌ను హ్యూజ్ బడ్జెట్‌తో ఎస్వీసీసీ పతాకంపై బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, బాపినీడు ఈ చిత్రాన్నినిర్మిస్తున్నారు. ముఖేష్ సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి మిక్కీ జె.మేయర్ సంగీతాన్ని, అవినాష్ కొల్ల ఆర్ట్ వర్క్‌ను అందిస్తున్నారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com